నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 19 అక్టోబర్ 2023 THURSDAY, OCTOBER 19, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12




ఈవీఎంలపై అధికారులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

# ఓటు హక్కు పక్కా..



## కొండరెడ్ల గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై విస్తృత అవగాహన

- భద్రాద్రి కలెక్టర్ ప్రత్యేక చొరవను అభినందించిన ఎన్నికల కమిషన్
- 80 ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం
- కొత్త ఓటర్లకు మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల్లో పోలీసుల ప్రత్యేక నిఘా

ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకునే విధంగా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ముఖ్యంగా జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గంలో గల కొండరెడ్ల గూడేలకు అధికారులు వెళ్లి గిరిజన, ఆదివాసీలకు ఓటు వేసే విధానంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. 80 ఏళ్లు దాటిన వృద్ధులకు వారి ఆరోగ్య పరిస్థితినిబట్టి ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు. ఈసారి కొత్త ఓటరుగా నమోదైన యువత కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 1,095 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. వాటిలో 282 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించిన అధికారులు అక్కడ ప్రత్యేక పోలీసు బలగాలను మోహరింపజేయనున్నారు. వందకు వంద శాతం ఓటింగ్ నమోదయ్యే విధంగా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం ముందుకెళ్తున్నది.

*- భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ)*

మధ్య పేజీలో..

8లో

## ఖమ్మాన్ని మరింత అభివృద్ధి చేస్తా

- సీఎం కేసీఆర్‌కు, నాకు హ్యాట్రిక్ విజయాన్ని అందించండి
- రూ.300 కోట్లతో తాగునీటి సమస్యను శాశ్వత పరిష్కారం
- నడిబొడ్డున లకారాన్ని నిర్మించి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాం
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

- సీఎం కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టోతో ప్రజలందరికీ మేలు
- సీపీఎం, కాంగ్రెస్ గెలిచినా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు
- ఒక్కసారి నాకు అవకాశమిస్తే నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా
- భద్రాచలం పర్యటనలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు

8

## ధనలక్ష్మీదేవిగా అమ్మవారి దర్శనం

లక్ష్మీ తాయారు అమ్మవారికి నేడు ధాన్యలక్ష్మి అలంకారం

8

8

## గోళ్లపాడు అభివృద్ధి చూడు

సుందరంగా మారిన గోళ్లపాడు చానల్ మురికి కాలువ

- భూగర్భంలోనే డ్రైనేజీ కోసం పైపులైన్ నిర్మాణం
- వర్షపు నీటిని తరలించడానికి ప్రత్యేకంగా పైపులైన్ల ఏర్పాటు
- ఆధునీకరించిన కాలువపై పార్కులు, ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు
- మంత్రి అజయ్‌కుమార్ చొరవతో ఏండ్లనాటి సమస్యకు తెర
- ఇటీవల పార్క్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

మధ్య పేజీలో..

మురికి కూపంలాంటి ఆ కాలువ ఖమ్మం నగరంలోని సుమారు పది డివిజన్ల ప్రజలకు రాత్రిపూట కంటిమీద కునుకులేకుండా చేసింది.. నగరవాసులు పందులు, దోమలతో సహవాసం చేసేవారు. ఎక్కడికక్కడ నిలిచిన మురుగు కారణంగా రోగాల బారిన పడేవారు. దుర్వాసనతో కాలువ పక్క నుంచి వెళ్తున్న వారి ముక్కుపుటాలు అదిరేవి. నాటి పాలకులు కాలువ మరమ్మతులకు పైసా విదల్చలేదు. అనారోగ్య సమస్యలకు కాలువ అని గుర్తించి కూడా ప్రజలకు విముక్తి కల్పించలేదు. ఆ కాలువే త్రీటౌన్ ప్రాంతంలోని గోళ్లపాడు కాలువ. స్థానికులు నేతలకు గోడు చెప్పుకున్నా గోడకు చెప్పినట్లుగా విని వదిలేశారు. కొన్ని పార్టీల నాయకులు 66 అడుగుల కాలువను ఇరువైపులా కొంతమేరకు ఆక్రమించారు. ఆయా స్థలాల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురికి కూపాలుగా ఉండేవి. గోళ్లపాడు కాలువను ఆధునీకరించేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కంకణం కట్టుకున్నారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను ఒప్పించి రూ.100 కోట్ల నిధులతో గోళ్లపాడు కాలువను సుందరీకరించారు. అండర్‌లైన్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. పలుచోట్ల పార్కులు నిర్మించారు. వాటిలో ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దారు. పార్కుల్లో ప్రస్తుతం పిల్లలు, పెద్దలు ఉదయం సాయంత్రాలు ఆహ్లాదకరంగా గడుపుతున్నారు.

*– ఖమ్మం, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

